19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 22 జులై 2025

పేజీలు : 8

## భక్తుల సౌకర్యర్థమే ఆలయ అభివృద్ధి

**-పుష్కరాలు ఘనంగా నిర్వహిస్తాం**

**-ఆగమ శాస్త్ర ప్రకారం నిర్మాణం**

**-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 21:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి క్షేత్రాన్ని నిత్యం వచ్చే వ్యక్తుల సౌకర్యం మరింత అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ దివ్యాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. సోమవారం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో



ఆలయ అభివృద్ధి పనుల్లో భాగంగా ఉగ్ర నరసింహ స్వామి ఆలయం పునర్నిర్మాణం చిత్రాలను ఆర్కిటెక్ట్, స్థపతి లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా 2లో



ఎందరెందరో విద్యార్థులను ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దిన కళాశాల. ఆరు దశాబ్దాల ప్రస్థానంలో ఎన్నో విజయాలు..

## వజ్రోత్సవానికి సిద్ధమైన ఎస్కేఎన్ఆర్ కాలేజ్

చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 22:1964 లో జగిత్యాల పట్టణంలో ప్రైవేట్ కళాశాలగా ఏర్పాటయిన ఎస్.కే.ఎన్.ఆర్.డిగ్రీ కళాశాల 1971 ఫిబ్రవరి 1న రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చింది.కాసుగంటి నారాయణ రావు అనే దాత 32 ఎకరాల భూమిని 60 ఏళ్ల క్రితం ఈ కళాశాలకు దానంగా ఇవ్వగా ఆరు దశాబ్దాల ప్రస్థానంలో ఎన్నో విద్యా విజయాలను అందుకొనిన ఈ డిగ్రీ కళాశాల 60 ఏళ్ళు పూర్తి చేసుకొని వజ్రోత్సావానికి సిద్ధమవుతోంది. ఎందరెందరో విద్యార్థులను ఉన్నత వ్యక్తులుగా ఈ కళాశాల తీర్చిదిద్దింది. స్థానికులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,ఎమ్మెల్సీ ఎల్.రమణ,మాజీ మంత్రులు రాజేశంగౌడ్,సుద్దాల దేవయ్య,మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శి గణపతి అలియాస్ ముప్పాల లక్ష్మణ్ రావు, మాజీ మెట్ పల్లి ఎమ్మెల్యే కొమోరెడ్డి రాములు, శాతవాహన యూనివర్సిటీ వి.సి.వీరారెడ్డి, హైకోర్టు జస్టిస్ పుల్ల కార్తిక్,1969 తెలంగాణ విద్యార్థి ఉద్యమ సంఘం జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు,ప్రస్తుత జిల్లా సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తో సహా ఎందరో ఐ.ఏ.ఎస్, ఐ.పి.ఎస్.లు, ప్రొఫెసర్లు,డాక్టర్లు,ఇంజనీర్లు, ఈ కళాశాలలోనే చదివిన ఘన చరిత్ర ఉంది.ప్రస్తుత కళాశాల ప్రిన్సిపాల్ అరిగేల ఆశోక్ సైతము ఇదే కళాశాల పూర్వ విద్యార్థి.

1965 లో ప్రారంభం...

1965 వ సంవత్సరంలో పి.వి.నర్సింహారావు చొరవతో ఈ కళాశాలకు గుర్తింపు వచ్చిందని పూర్వ విద్యార్థి నాయకులు చెబుతున్నారు. మొదటి ప్రిన్సిపాల్ గా వెలిచాల కొండల్ రావును నియమించారు.ఆయన ఈ కళాశాలలో బీ.ఎస్సీ, బి .జడ్సి,బీ.ఏ.,బీ.కామ్,కోర్సులు నిర్వహించేందుకు ఓ.యు.నుంచి అనుమతి పొందారు.తెలుగు సాహిత్య మేధావులు కోవెల సంపత్ కుమారాచారి,ఆరుట్ల భాష్యాచారి లని తెలుగు లెక్చరర్లుగా,కృష్ణమూర్తి,జోసెఫ్ ,సుఖదాన్,లు కేరళ నుంచి వచ్చి ఆంగ్ల లెక్చరర్లుగా పని చేశారు.అప్పయ్యశాస్త్రి,పాండురంగా రావు,,చలపతి రావు,డాక్టర్ ఆదిభట్ల నాగభూషణం,శ్రీనివాస చారి వంటి మేధావులైన ఉపన్యాసకులు ఈ కళాశాలలో విద్యార్థులకు భోధనలు చేశారు.

పీజీ,డిగ్రీ కోర్సులు 2లో

### నిబంధనలకు విరుద్ధంగా

## కాంట్రాక్టర్లకు పనులు అప్పగింత

**-టెండర్ అగ్రిమెంట్, వర్క్ ఆర్డర్ లేకుండానే పనులు చేస్తారా..?**

**-మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 21:** జగిత్యాల మున్సిపాలిటీలో నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టర్లకు పనులు అప్పగిస్తున్నారని, టెండర్ అగ్రిమెంట్, వర్క్ ఆర్డర్ లేకుండానే ఎలా పనులు చేస్తారని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి ప్రశ్నించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేకాధికారి కలెక్టర్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ నియమ నిబంధనలకు అనుగుణంగా జగిత్యాల మున్సిపాలిటీలో పనులు జరుగుతాయని ఆశిస్తే జగిత్యాలలో గత బిఆర్ఎస్ పాలన కనపడుతుందని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇంజనీరింగ్ అధికారులు ఆన్లైన్లో ధృవీకరణ లేకుండానే పనులు చేపట్టడం జరుగుతుందని, పట్టణంలో 10 వార్డుల్లో ఏ విధమైన టెండర్ అగ్రిమెంట్, వర్క్ ఆర్డర్ లేకుండా పనులు జరుగుతున్నాయని, ఈ పనులకు మున్సిపల్ అధికారులు మార్కౌట్ ఇస్తున్నారా లేక కాంట్రాక్టర్ ఏలాంటి అనుమతులు లేకుండా పనులు చేపడుతున్నారని ప్రశ్నించారు. అగ్రిమెంట్ లేకుండా పనులు చేపట్టం తన రాజకీయ జీవితంలో చూడలేదని, జగిత్యాల మున్సిపాలిటీలో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న 2లో

## యువతకు పూర్తిస్థాయిలో ఉపాధి కల్పిస్తాం

**రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జులై 21 :** యువతకు ఉపాధి కల్పనలో అండగా ఉండాలన్నదే ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో టాస్క్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వృత్తి శిక్షణా కేంద్రాన్ని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, టాస్క్ సీఈఓ శ్రీకాంత్, సింగరేణి జీఎం రాజేశ్వర రెడ్డి లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, ఎంబీఏ తదితర ఉన్నత విద్యనభ్యసించిన నిరుద్యోగ యువతకు స్కిల్ శిక్షణా కార్యక్రమా లు నిర్వహిస్తున్నామని తెలిపారు. భూపాలపల్లి జిల్లా యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. నైపుణ్యం కలిగిన యువతకు బహుళ జాతి సంస్థలు ప్రాధాన్యత ఇస్తున్నాయని, టాస్క్ ద్వారా 50 పరిశ్రమలతో భాగస్వామ్యం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు వివరించారు. శిక్షణ పొందిన అభ్యర్థులకు సింగరేణి, విద్యుత్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు.రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, యువతలో నైపుణ్యాలను వెలికితీసేందుకు, వారికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా వృత్తి శిక్షణా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ఈ కేంద్రాలు యువత తమపై తాము ఆధారపడేలా చేయడం లక్ష్యంగా పనిచేస్తాయని పేర్కొన్నారు. అలాగే, శిక్షణా కేంద్రంలో ఫాకల్టీ ఉత్తమంగా ఉండేలా చూసుకోవాలని, కేవలం నామమాత్రంగా కాకుండా ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ కేంద్రాన్ని ఉత్తమ శిక్షణా కేంద్రంగా అభివృద్ధి చేయాలని సూచించారు. సింగరేణి, జెన్కో వంటి ప్రాంతాలలో ఉపాధి అవకాశాల కోసం -2లో

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**చురకలు విలేకరి, మెట్‌పల్లి, జులై 21 :** మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న తెలుగు, పొలిటికల్ సైన్స్,కామర్స్ మరియు కంప్యూటర్ అప్లికేషన్స్ పోస్టుల నియామకం కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సంబంధిత సబ్జెక్టులో పోస్ట్ గ్రాడ్యుయేషన్ (పీ.జీ)తో పాటు యుజిసి నెట్,సెట్,పీహెచ్.డి వంటి అర్హతలు గల అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 22వ తేదీ నుంచి 24 వ తేదీ వరకు కళాశాల కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించాలని ఆయన సూచించారు. దరఖాస్తుతో పాటు తమ బయోడేటా మరియు అర్హత, అనుభవం వంటి అన్ని సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీల సెట్ ను విధిగా సమర్పించాలని ఆయన పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మాత్రం తప్పకుండా ఈ నెల 25 వ తేదీన అనగా శుక్రవారం అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో నేరుగా కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉదయం 11 గంటల వరకు తప్పకుండా హాజరు కావాలన్నారు.దరఖాస్తుదారులు ఆలస్యంగా వస్తే మాత్రం వారి దరఖాస్తులను పరిశీలించడం జరగదన్నారు.

## కాంగ్రెస్ హయాంలో గ్రామాల అభివృద్ధి



**చురకలు విలేకరి, మెట్‌పల్లి రూరల్, జులై 21 :** పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా గ్రామాల అభివృద్ధికై తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అనునిత్య కృషి చేస్తుందని బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు మండలంలోని వేంపేట్ గ్రామంలో మంజూరైన అంగన్వాడీ స్కూల్ భవన నిర్మాణానికి స్థానిక నాయకులతో కలిసి అల్లూరి మహేందర్ రెడ్డి భూమిపూజ చేశారు. అంగన్వాడీ భవన నిర్మాణ మంజూరుకు కృషి చేసిన జువ్వాడి నర్సింగరావు కు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి అశోక్,పంచాయితీ రాజ్ ఇంజనీర్, మార్కెట్ డైరెక్టర్ ప్రవీణ్,ఇందిరమ్మ కమిటీ నాయకులు అల్లూరి సురేందర్ రెడ్డి,శ్రీను, రమేష్,తుమ్మల లింగారెడ్డి,నల్ల శేఖర్,సుకుమార్ రెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ రాము,సాకాలి శంకర్, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కల్వచర్లలో బోనాల వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 21 :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో ఆర్ఎస్‌కె ఆపన్నహస్తం ఫౌండర్ రేండ్ల శారద కుమారస్వామి ఆధ్వర్యంలో బోనాల జాతర నిర్వహించారు.పెద్ద సంఖ్యలో మహిళాలు బోనంతో బారి ఊరేగింపు చేపట్టారు.తోలుత గ్రామ దేవతల వద్ద కొబ్బరి కాయలను కొట్టి గ్రామ పురవిధుల గుండా ఊరేగింపుగా వెళ్లి పెద్దపోచమ్మ తల్లిని దర్శించుకున్నారు.అమ్మ వారికీ బోనాన్ని నైవేద్యంగాసమర్పించారు. గ్రామం పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని రేండ్ల శారద కుమారస్వామి దంపతులు అమ్మవారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.పెద్ద పోచమ్మ ఆలయం వద్ద వంటలు చేసి మహిళలందరూ భోజనాలు చేశారు.

# వజ్రోత్సవానికి సిద్ధమైన ఎస్‌కెఎన్‌ఆర్ కాలేజ్

**మొదటి పేజీ తరువాయి....**

ఈ కళాశాలలో...

సువిశాలమైన ప్రాంతంలో ఉన్న ఈ కళాశాలలో ప్రస్తుతం డిగ్రీ,పి.జీ.విద్యకు సంబంధించిన పలు కోర్సులున్నాయి.ఇంజనీరింగ్,పాలీసెట్ హెల్ప్ లైన్ వసతి ఉంది.నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు పొందుటకు శిక్షణ ఇచ్చే బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేశారు.జిల్లాలోని జగిత్యాల,కోరుట్ల, ధర్మపురి,చొప్పదండి,నియోజకవర్గ విద్యార్థులు, మంచిర్యాల జిల్లాలోని పలు గ్రామాల విద్యార్థులు ఈ కళాశాలలో ప్రవేశాలు పొంది 605 మంది విద్యను అభ్యసిస్తున్నారు.ప్రస్తుతం కళాశాలలో 26 మంది భోదనా సిబ్బంది,30 మంది భోదనేతర సిబ్బంది విద్యార్థులకు విద్యా సేవలు అందిస్తున్నారు. ఎన్.ఎస్సెస్, ఎన్.సి.సి.విభాగాలు,డిజిటల్ లైబ్రరీ వంటి సౌకర్యాలున్నాయి.ఓపెన్ జిమ్,వాకింగ్ ట్రాక్ వంటి వసతులతో అలరారుతోంది.

**వజ్రోత్సావాలకు సన్నాహాలు....**

ఎస్.కే.ఎన్.ఆర్.డిగ్రీ కళాశాల వజ్రోత్సావాలకు సంబంధించిన సమావేశం సోమవారం హైదరాబాద్ లోని సిస్టర్ నివేదిత పాఠశాలలో జరిగింది.ఈ సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,ఎమ్మెల్సీ ఎల్.రమణ,మాజీమంత్రి రాజేశం గౌడ్,తో సహ పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. వజ్రోత్సావాలను ఘనంగా నిర్వహించేందుకు నిర్ణయించారు.

### జగిత్యాలకు తలమానికం...



జగిత్యాల జిల్లాకు విద్యలో తలమానికంగా ఎస్.కే.ఎన్.ఆర్. డిగ్రీ కళాశాల నిలుస్తోంది. ఎందరో మహామహులను దేశ స్థాయిలో పరిచయం చేసింది.ఈ కళాశాలలో చదివిన విద్యార్థులు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారు. వజ్రోత్సావానికి సంపూర్ణ సహకారాన్ని అందిస్తాను.

-డాక్టర్ ఎం.సంజయ్ కుమార్, ఎమ్మెల్యే జగిత్యాల పూర్వ విద్యార్థి

### ఆరు దశాబ్దాల ప్రస్థానంలో ఎన్నో విజయాలు



జగిత్యాల ఎస్.కే.ఎన్.ఆర్. కళాశాల ఉత్తర తెలంగాణ జిల్లాల్లో పేరు ప్రఖ్యాతులు సాధించింది.ఈ కళాశాల లో చదివిన విద్యార్థులు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారు. వజ్రోత్సావానికి సిద్దమ వుతున్న సందర్భంగా అప్పటి మధుర స్మృతులు యాదికొస్తున్నాయి.

-ఎల్.రమణ, ఎమ్మెల్సీ, పూర్వ విద్యార్థి నేత

### విద్యాజగత్తులో ధ్రువతార ఈ కళాశాల



విద్యాజగత్తులో ధ్రువతారగా నిలిచిన ఎస్.కే.ఎన్.ఆర్.కళాశాల ఆరు దశాబ్దాల ప్రస్థానంలో ఎన్నో విజయాలను అందుకున్నది. ఒకప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో స్థాపించిన కళాశాలకు ప్రస్తుత అధికార కాంగ్రెస్ ప్రభుత్వం వజ్రోత్సావాన్నీ జరపడానికి నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పూర్వ విద్యార్థుల తరపున కోరుతున్నాను.

-హరి ఆశోక్ కుమార్, న్యాయవాది తెలంగాణ విద్యార్థి ఉద్యమ నేత.పూర్వ విద్యార్థి

# భక్తుల సౌకర్యర్థమే ఆలయ అభివృద్ధి

**మొదటి పేజీ తరువాయి....**

ఆయన మాట్లాడుతూ ధర్మపురి పుణ్యక్షేత్రం ఎంతో చారిత్ర కలిగిన క్షేత్రమని దేవతలు నడిచిన నెల అని, బ్రాహ్మణ అగ్రహారం, పవిత్ర గోదావరి తీరాన వెలసిన ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రాన్ని నిత్యం వచ్చే భక్తులకు అనుగుణంగా అభివృద్ధి చేయనున్నట్లు, అదే విధంగా శిథిలావస్థలో ఉన్న ఉగ్ర నరసింహ స్వామి ఆలయాన్ని పునర్నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధి పనులు ఆగమ శా... ప్రకారం పండితుల సూచనల ప్రకారం చేపడుతామని పేర్కొన్నారు. 2027 పుష్కరాలను ప్రజలకు ఇబ్బంది కలగకుండా భక్తులకు అవసరాల కోసం అభివృద్ధి పనులు చేసి పుష్కరాలు ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. పుష్కరాల కోసం ముఖ్యమంత్రి ప్రత్యేక నిధులు మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమములో దేవస్థాన కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, చైర్మెన్ శ్రీ జక్కు రవీందర్, దేవాదాయశాఖ స్థపతి వల్లి నాయగం, సూపరింటెండెంట్ ఇంజనీయర్ ఓంప్రకాష్ రావు, ఎక్జిక్యూటివ్ ఇంజనీయర్, శ్రీనివాస శర్మ, అర్కిటెక్ట్ శరయ, ధర్మపురి దేవస్థాన ఇంచార్జి ఎక్జిక్యూటివ్ ఇంజనీయర్ టి.రాజేష్, డిప్యూటి ఎక్జిక్యూటివ్ ఇంజనీయర్ ఎమ్.రఘునందన్, అసిస్టెంట్ ఇంజనీయర్ ఎస్.ప్రతాప్, ధర్మకర్తలు ఎదులపురం మహేందర్, బాదినేని వెంకటేష్,బోల్లారపు పోచయ్య, గుడ్ల రవీందర్, మందుల మల్లేష్, నేదునూరి శ్రీధర్, రాపర్తి సాయికిరణ్, స్థంభంకాడి గణేష్ , కాంగ్రెస్ నాయకులు,దేవస్థాన సిబ్బంది అర్చకులు పాల్గోన్నారు.

# యువతకు పూర్తిస్థాయిలో ఉపాధి కల్పిస్తాం

**మొదటి పేజీ తరువాయి...**

నిరుద్యోగ యువతకు ఈ కేంద్రాలు ఉపాధి కల్పన వేదికగా నిలవాలని ఆయన స్పష్టం చేశారు.అంతకు ముందు జిల్లా కేంద్రంలోని భాస్కర గడ్డలో రెండు పడక గదుల ఇళ్ళు మంజూరు అయిన లబ్ధిదారులకు నూతన బట్టలు పెట్టి శుభాకాంక్షలు తెలిపారు. అన్ని సౌకర్యాలు కల్పిస్తామని స్పష్టం చేశారు.అనంతరం జిల్లా కేంద్రంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన గ్రంధాలయాన్ని ప్రారంభించారు.

## నిబంధనలకు విరుద్ధంగా

# కాంట్రాక్టర్లకు పనులు

**మొదటి పేజీ తరువాయి....**

పనుల గురించి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి పారదర్శక పాలన అందిస్తుంటే జగిత్యాలలో మాత్రం ప్రభుత్వం మారిన తర్వాత కుండా ఏలాంటి మార్పు రాకుంటే ఏలా అని, అగ్రిమెంట్, వర్క్ ఆర్డర్ లేకుండా పనులు చేపట్టవచ్చా అని అధికారులను ప్రశ్నించారు. ఇంజనీరింగ్ అధికారులు స్పందించి అగ్రిమెంట్ పూర్తి అయితే అగ్రిమెంట్ ఎప్పుడు జరిగిందో, వర్క్ ఆర్డర్ ఎప్పుడు వచ్చిందో ఆ పత్రాలను మీడియా ఎదుట చూపాలన్నారు. అంతకుముందు ఏఐసిసి అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు బండ శంకర్, జున్ను రాజేందర్, సిరాజోద్దీన్ మన్సూర్, కల్లెపెల్లి దుర్గయ్య, గాజుల రాజేందర్, పుప్పాల అశోక్, ముకస్సర్ అలీ సహర్, గుండ మధు, రజినికాంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల రక్షణకు

# ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (భూపాలపల్లి )జూలై 21.** శాంతి భద్రతల పర్యవేక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, సమా చార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.సోమవారం గోరి కొత్తపల్లి మండలంలో నూతనంగా నిర్మితమైన పోలీస్ స్టేషన్‌ను భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు సభలో మంత్రులు మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతలు, చట్టవ్యవస్థ పటిష్టంగా ఉండేలా పోలీస్ వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు గోరి కొత్తపల్లిలో నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటైనందుకు హర్షం వ్యక్తం చేశారు. ఇది స్థానిక ప్రజలకు రక్షణకు భాసటగా నిలుస్తుందని తెలిపారు.

# కాలేజ్ ప్రిన్సిపాల్‌గా ఇమ్రాన్‌ఖాన్ బాధ్యతల స్వీకరణ

**చురకలు ప్రతినిధి,కోరుట్ల, జూలై 21 :** గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ కోరుట్ల నూతన ఎఫ్ఏసీ ప్రిన్సిపాల్‌గా డాక్టర్ ఇమ్రాన్ ఖాన్ బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత ప్రిన్సిపాల్ గౌసుర్ రెహమాన్ దీర్ఘకాలిక సెలవులో ఉన్న నేపథ్యంలో విద్యాసంస్థ అభివృద్ధికి నూతన బాధ్యతదారుగా ఆయన పదవి చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల ఉర్దూ మీడియం టీమ్ ఆధ్వర్యంలో ఒక గౌరవ సభను ఏర్పాటు చేశారు. ఉర్దూ మీడియం స్టాఫ్ సెక్రటరీ మహమ్మద్ ఎహ్తేషాముద్దీన్ కలీమ్, పరీక్ష కార్యదర్శి లెక్చరర్లు అహ్మద్ మొహియుద్దీన్,



మొహమ్మద్ రహమత్ అలీ, ప్రశాంత్, షేక్ ఫాతిమా తదితరులు డాక్టర్ ఇమ్రాన్‌ఖాన్‌ను సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సమావేశానికి సీనియర్ స్టాఫ్ సభ్యులు నటరాజ్, హబీబ్ మొహమ్మద్, సంజీవ్,ఎ.శ్రీనివాస్,ఫాతిమా బేగం,షాహిద్ అలీ, ఫిరోజ్, ఫైజా బుతుల్, నాజియా సుల్తానా,తదితరులు కూడా హాజరై కొత్త ప్రిన్సిపాల్ పట్ల గౌరవం చూపించారు. ఈ సందర్భంలో తన ప్రసంగంలో డాక్టర్ ఇమ్రాన్ ఖాన్ మాట్లాడుతూ చారిత్రాత్మక కోరుట్ల జూనియర్ కాలేజ్‌ను విద్యా, ప్రగతిశీలత పరంగా మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు తాను కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు. తనకు ప్రిన్సిపాల్ గౌసుర్ రెహమాన్ ఇచ్చిన మార్గదర్శకత్వాన్ని కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. అదే సమయంలో సిబ్బంది, విద్యార్థులంతా తమ తమ విధుల్లో నిజాయితీగా పనిచేయాలని ఆకాంక్షించారు.

# గడి గురుజు ప్రాంత నిర్మాణాలకు అనుమతులపై జీవో

**-జువ్వాడి నర్సింగరావుకు కృతజ్ఞతలు**
**-నర్సింగరావు కృషిని ఈ ప్రాంత ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని స్పందన**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూలై 21 :** గడి గురుజు ప్రాంత ప్రజల ఆకాంక్షలకు తగినట్లుగా,ఇళ్ల నిర్మాణాలకు అనుమతులపై రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఈ అనుమతులు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు నిరంతర ప్రయత్నాల ఫలితంగా లభించాయని కాంగ్రెస్ నాయకులు వెల్లడించారు. ఈ విషయాన్ని పురస్కరించుకుని సోమవారం గడి గురుజు ప్రాంతంలో విలేకరుల సమావేశం జరిగింది. తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో వసీం, అహ్మద్ అబ్దుల్ ఖయ్యూం, సోగ్రాబీ, ఏఆర్ అక్బర్ తదితరులు మాట్లాడారు. వారు తెలిపిన ప్రకారం, గతంలో ఈ ప్రాంతంలో 300 అడుగుల పరిధిలో నిర్మాణాలకు అనుమతులు లభించక ఇబ్బందులు ఎదురయ్యాయి. ప్రజల విన్నపాలపై స్పందించిన నర్సింగరావు ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావుతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేశారు. అధికారికంగా,మెమో 8/2153/2013 ప్రకారం 15 అడుగుల పరిధిలో నిర్మాణాలు నిషేధించబడ్డాయి. అయితే మిగిలిన భూభాగాల్లో అనుమతులు మంజూరయ్యాయి. జయేశ్ రంజన్ ఆర్డినెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్, మున్సి పల్ కమిషనర్‌కు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఈ అనుమతులు లభించినందుకు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ జువ్వాడి నర్సింగరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇది ప్రజల అవసరాలకోసం చేసిన నిజమైన కృషి.దీనిని బీఆర్ఎస్ నేతలు తమదిగా ప్రచారం చేసుకోవడం దురదృష్టకరం అని కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. ఇది జువ్వాడి నర్సింగారావు చొరవ వల్ల సాధ్యమైంది. ఈ మంచి పనిని మా గడి గురుజు ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరు అని పలువురు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కోరుట్ల పశువైద్య కళాశాలలో ఉపాధి అవగాహన సదస్సు

**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూలై 21 :** కోరుట్ల పశువైద్య శాస్త్ర కళాశాలలో ఈ నెల 16న ఉపాధి అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించబడింది. ప్రముఖ అంతర్జాతీయ పశుసంబంధిత ఆహార తయారీ సంస్థ బెంటోలి భారత విభాగానికి చెందిన జాతీయ మేనేజర్ సంజీవ్ భరద్వాజ్, తెలుగు రాష్ట్రాల మేనేజర్ లక్ష్మణ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వెటర్నరీ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ఈ కార్యక్రమంలో ప్రైవేట్ రంగంలో అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలు, వ్యాపార రంగ ప్రాథమికాలు, ఆవిష్కరణ అవకాశాలపై వారు విపులంగా చర్చించారు. అంతర్జాతీయ స్థాయిలో ఉన్న అవకాశాలపై కూడా విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల అసోసియేట్ డీన్ డా. దాసరి శ్రీనివాస్ పర్యవేక్షణలో, ప్లేస్‌మెంట్ సెల్ అధికారి డా. రాధాకృష్ణ సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. అధ్యాపకులు డా. పల్లవి, డా. మోహిత కార్యక్రమ నిర్వహణలో చురుకుగా



పాల్గొన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సదస్సును విజయవంతంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఉపాధి అవకాశాలపై అవగాహన పెంపుతోపాటు భవిష్యత్ లక్ష్యాలపై స్పష్టతనూ అందించిందని నిర్వాహకులు పేర్కొన్నారు.

## అంతర్జాతీయ గైనకాలజిస్టుల సదస్సులో

# కోరుట్ల డాక్టర్ స్వీతీ అనుప్ ప్రసంగం

**చురకలు ప్రతినిధి,కోరుట్ల జూలై 21 :** హైదరాబాద్‌లో జరిగిన అంతర్జాతీయ గైనకాలజిస్టుల సదస్సులో కోరుట్లకు చెందిన ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ స్వీతీ అనుప్ రావు ప్రసంగించే అరుదైన అవకాశం పొందారు. సుమారు 18,000 మంది దేశీ-విదేశీ వైద్యులు పాల్గొన్న ఈ విశిష్ట సదస్సులో ఆమె మాట్లాడుతూ, మహిళల పునరుత్పత్తి వ్యవస్థపై ఆచరణాత్మక అంశాలను శాస్త్రీయంగా వివరించారు. ఆమె అభిప్రాయాలు, పరిశోధనల వివరాలు అంతర్జాతీయ వైద్య వేదికపై ప్రశంసలు అందుకోగా, అనేక మంది నిపుణులు అభినందనలు తెలిపారు. డాక్టర్ స్వీతీ అనుప్ రావు ప్రసంగం గర్భధారణ, మహిళల ఆరోగ్యం, ఆధునిక చికిత్సల పద్ధతులపై విలువైన సమాచారం అందించిందని నిర్వాహకులు పేర్కొన్నారు. కోరుట్ల, మెట్‌పల్లి జగిత్యాల ఐఎంఏ ప్రతినిధులు డాక్టర్ స్వీటీ అనుపురావుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, అంతర్జాతీయ వేదికపై జిల్లా వైద్య ప్రతిభ వెలిగిందని హర్షం వ్యక్తం చేశారు.




## ఎమ్మెల్యే పరామర్శ



**చురకలు విలేకరి, జగిత్యాల, జూలై 21 :** జగిత్యాల పట్టణానికి చెందిన ఆరె కటిక సంఘ నాయకులు గోగికార్ భూమన్న ఇటీవలే గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను సోమవారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట మాజీ కౌన్సిలర్ బాలే శంకర్, నాయకులు దుమాల రాజ్ కుమార్,నక్కల రవీందర్ రెడ్డి,ప్రవీణ్ రావు, క్రాంతి,శివాజీ,భరత్,తదితరులున్నారు.

## అతిథి అధ్యాపకులకై దరఖాస్తుల ఆహ్వానం

**చురకలు విలేకరి, జగిత్యాల, జూలై 21 :** జగిత్యాల ఎస్ కే ఎన్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి వివిధ సబ్జెక్టులు బోధించుటకు అతిధి అధ్యాపకలకై అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అరిగేల అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ కేఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జగిత్యాలలో కామర్స్ - 1. కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్-1, ఇంగ్లీష్ -1, చరిత్ర- 1. గణిత శాస్త్రము-1, భౌతిక శాస్త్రము- 1.రాజనీతి శాస్త్రం 1,తెలుగు2 పోస్టులభర్తీకి ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని, జులై 25 శుక్రవారం ఇంటర్వ్యూ నిర్వహిస్తామని ప్రిన్సిపాల్ తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణంకు భూమిపూజ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (21) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని డబ్బాగ్రామంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేశెట్టి జివన్ ,పంచాయతీ కార్యదర్శి రవళి,మాజీ ఉప సర్పంచ్ రాజేశ్వర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కనక మురళి, జానాశంకర్,యువ లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి అడ్లూరి



**చురకలు విలేఖరి, వెల్గటూర్, జులై 21 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రానికి చెందిన గాజుల శ్రీనివాస్ ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందగా విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎస్సీ ఎస్టీ, మైనార్టీ,వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సోమవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుని చిత్రపటాని కి పూలమాలవేసి నివాళులర్పిం చారు. మంత్రితో పాటు మండల నాయకులు మురళి గౌడ్, సతీష్, సందీప్ రెడ్డి, ఉదయ్ గౌడ్, ప్రవీణ్, అజయ్, సుమన్, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి వాలీబాల్ విజేత వెల్గటూర్

**-క్రీడలతో మానసిక ఉల్లాసం. ఎస్ ఐ ఉమాసాగర్**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 21 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ పోలీస్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన మండలస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ లో వెల్గటూర్ జట్టు విజేతగా నిలిచింది. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పోలీసు శాఖ నిర్వహించిన ఈ టోర్నీనిస్థానికఎస్సైఉమాసాగర్ ప్రారంభించారు.అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. 6 జట్లు పాల్గొన్న ఈ టోర్నీలో విజేతగా నిలిచిన వెల్గటూర్ జట్టు ధర్మపురి నియోజకవర్గ స్థాయిలో జరిగే పోటీలో పాల్గొంటుందని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై ఉమాసాగర్ మాట్లాడుతూ క్రీడలతో శారీరక ధారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు.యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, చెడు వ్యసనాలకు దూరం చేయడం ఉద్దేశ్యంతో ఈ టోర్నీనిర్వహించినట్లుతెలిపారు. యువత ఒక లక్ష్యాన్ని ఏర్పరచు కొని ప్రణాళిక బద్ధంగా కష్టపడి ఆసక్తి ఉన్న రంగంలో రాణించా లని తెలిపారు.తద్వారా మీ తల్లిదండ్రులకు,మీ ఊరికి పేరు తీసుకురావాలని సూచించారు. చెడు కార్యకలాపాలకు అలవా టు పడేవారి గురించి పోలీసుల కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ కాంపెల్లి సతీష్,సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు నక్క సురేష్, మూగల సంతోష్, రాజశేఖర్, మ్యాకల వికాస్,ఆకుల సుమన్, పోలీసు సిబ్బంది నూనెకుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.



# ముస్లిం పిల్లలు అందరూ విద్యావంతులు కావాలి





**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూలై,21 :** బైతుల్ మాల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమం ముస్లిం సమాజంలో విద్యాభివృద్ధి అవసరం ఎంతో ఉందని, ప్రతి ముస్లిం బాలికలు,బాలురు విద్యావంతులు కావాలని ఆకాంక్షిస్తున్న ట్టు జిల్లా మైనారిటీ సెల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు 32వ వార్డు ఇంచార్జ్ ఎం.ఏ.వసీం,అహ్మద్ అబ్దుల్ ఖయ్యూం, తిరుమల గంగాధర్ పేర్కొన్నారు. సోమవారం ఏ.జె.ఎం ఫంక్షన్ హాల్, కోరుట్లలో బైతుల్ మాల్ కోరుట్ల ఆధ్వర్యంలో, హజరత్ మౌలానా ముఫ్తీ సయ్యద్ మజాహర్ ఖాస్మీ నక్షబంది అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నిరుపేద ముస్లిం విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎం.ఏ. వసీం, మాజీ బైతుల్మాల్ అధ్యక్షులు అహ్మద్ అబ్దుల్ ఖయ్యూం, తిరుమల గంగాధర్ మాట్లాడుతూ రాబోయే కాలం సాంకేతికత ఆధారంగా ఉంటుంది. కంప్యూటర్లు, యాంత్రిక పరికరాలు ప్రధానమైన ప్రపంచంలో విద్యావంతు లకే స్థానం ఉంటుంది.చదువుకోని వారు వెనుకబడిపోతారు.అందుకే ప్రతి ముస్లిం విద్యార్థి పట్టుదలతో చదవాలి, ఉన్నత స్థాయికి చేరాలి అని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో తిరుమల గంగాధర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, బైతుల్ మాల్ కోరుట్ల కమిటీ సభ్యులు, ముస్లిం విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.పేద విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేసి, విద్యలో వారి ప్రయాణాన్ని ప్రోత్సహించడం బైతుల్ మాల్ లక్ష్యంగా పెట్టుకున్నదని నిర్వాహకులు తెలిపారు. విద్యను బలపరిచే ఈ కార్యక్రమం పట్ల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## టీయుడబ్ల్యుజె జిల్లా కార్యదర్శికి సన్మానం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జులై 21 :** మండలంలోని ఆత్మకూర్ గ్రామానికి చెందిన బిజ్జారపు నవీన్ టీయుడబ్ల్యుజె హెచ్ 143 జిల్లా సంయుక్త కార్యదర్శిగా, మెట్ పల్లి వెండి బంగారు వర్తక సంఘం అధ్యక్షులుగా ఇటీవల ఏకగ్రీవంగా నియమకమైన సందర్భంగా వారిని ఆత్మకూర్ గ్రామంలో అంబేద్కర్ కూడలి వద్ద వివిధ పార్టీల,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు సోమవారం ఘనంగా సన్మానించి, స్వీట్లు పంపిణీ చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మకూర్ కు చెందిన వ్యక్తి జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో పదవులు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగుల బలరాం మూర్తి, అంబేద్కర్ సంఘం నాయకులు నేరేళ్ల లక్ష్మణ్,కాంగ్రేస్ పార్ట్ ఎస్ సి సెల్ మండల అధ్యక్షుడు నేరేళ్ల శ్రీనివాస్,న్యాయవాది నేరేళ్ల శ్రీధర్,బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చిలివేరి దిలీప్ గౌడ్,నాయకులు తిపిరెడ్డి జీవన్ రెడ్డి,యేలేటి మహిపాల్ రెడ్డి,దాత్రిక లక్ష్మినారాయణ, మ్యాన ప్రసాద్,తుమ్మల శిముడయ్య,పసుల సుమన్, చౌటుపల్లి మున్నా, నేరేళ్ల సృజన్,చుక్క సాగర్,మొండి భూమేష్,లక్కం గంగాధర్,బిజ్జరపు ప్రశాంత్, మధు, వెంకటేష్, గుండవేని రాజం,రాజారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరిని కలిసిన నూతన కార్యవర్గం



**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 21 :** ధర్మపురి పట్టణ మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఆదివారం ఎన్నికైన సందర్భంగా మున్నూరు కాపు పట్టణ అధ్యక్షుడు చిపిరిశెట్టి రాజేశ్ ఆధ్వర్యంలో సభ్యులు సోమవారం ధర్మపురి క్యాంపు కార్యాలయంలో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించి సన్మానించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ నూతన ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు. మున్నూరు కాపు సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి బండి మహేష్,ఉపాధ్యక్షుడు ముత్తినేని లక్ష్మణ్, మున్నూరు కాపు సంఘ నాయకులు బక్కశెట్టి మల్లేశం, చల్ల జనార్ధన్, గడిపల్లి సత్యనారాయణ, ఒడ్నాల రాజన్న, సంగి ఆనంద్, కస్తూరి రాజన్న,కస్తూరి మురళి, చల్ల రవి, పానుగంటి రవి,ఇమ్మడి శ్రీనివాస్, బొంగురాల శ్రీనివాస్, కాశెట్టి రాము,గాజు రాము, నరెడ్ల రవి,మాదాసు మల్లేష్,కాసెట్టి భాస్కర్,అప్పం తిరుపతి, స్తంభంకాడి గణేష్, స్తంభంకాడి మహేష్,శీలం విలాస్ అయ్యోరి వినోద్ తదితరులున్నారు.

## యామపుర్‌లో నేల కొరిగిన మొక్కజొన్న పంట



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (21) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో తేలికపాటి వర్షం సోమవారం కురిసింది. రైతులు వేసిన మొక్కజొన్న ,సోయాబీన్, పసుపు ,వరి తదితర పంటలకు కొంత ఉపశమనం లభించింది. యామపూర్ గ్రామంలోని క్యాతం తిరుపతిరెడ్డికి చెందిన ఎకరం మొక్కజొన్న పంట గాలి బీభత్సానికి నేలకొరిగి నష్టం జరిగింది.

## ఎలక్ట్రికల్,ప్లంబర్ మండల నూతన సంఘం ఏర్పాటు



**చురకలు విలేఖరి,వెల్గటూర్, జులై 21 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం ఆవరణలో నూతనంగా రుద్ర ఎలక్ట్రిషన్, ప్లంబింగ్ వెల్గటూర్ మండలం సంఘం రేజిస్ట్రేషన్ నం. 417/2025 ద్వారా ఏర్పాటు చేసుకొన్నారు. అనంతరం సంఘ నూతన అధ్యక్షునిగా బండమీది గోపి (వెల్గటూర్) ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షు లుగా దాసరి హరీష్ (మొక్కట్రా వుపేట) ప్రధాన కార్యదర్శిగా పొరండ్ల శ్రీనివాస్ (కోటిలింగాల) సంయుక్త కార్య దర్శిగా పందిగిరిసత్తయ్య(పాషిగామ) కోశాధికారిగాబత్తినిభరత్ (కప్పారావుపేట)కార్యవర్గసభ్యులు గా పాదం రవి (స్తంభంపెల్లి) బోరేసంతోష్ (చెగ్యాం) లను ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఎలక్ట్రి షియన్,ప్లంబర్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన మంత్రి అడ్లూరి



**చురకలు విలేకరి, ధర్మపురి,జులై 21 :** ధర్మపురి మండలంలోని వివిధ కారణాలతో మృతి చెందిన వారి కుటుంబాలను సోమవారం ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరామర్శించారు.జైనా గ్రామానికి చెందిన కట్ట భీమయ్యా, తీగల ధర్మారం కు చెందిన సల్లూరి రాజేశం,దొనూర్ కు చెందిన గోల్లన రవి,ధర్మపురి కి చెందిన తిరమందాసు మనింద్ర కుటుంబాలను మంత్రి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. దమ్మన్నపేట గ్రామానికి చెందిన దూడ శైలజ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా భర్త సతీష్ గాయాల పాలై చికిత్స పొంది ఇంటికి రాగా వారిని పరామర్శించి అదేవిధంగా దోనుర్ గ్రామానికి చెందిన గొల్లెన రవి కుటుంబాలకు చెరో 5వేల రూపాయలు ఆర్థిక సహాయం వారికి అందజేశారు.ఆయన వెంట మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు సంగ నర్సింహులు, మండల ఉపాధ్యక్షుడు వేముల రాజేశ్,జిల్లా ఎస్సి సెల్ కార్యదర్శి చిలుముల లక్ష్మణ్, పట్టణ కాంగ్రెస్ అద్యక్షుడు చిపిరిశెట్టి రాజేశ్,సింహారాజు ప్రసాద్,తోడేటి గంగాధర్, దాసరి పురుషోత్తం, ఇష్తేకర్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా రెపరెపలాడించాలి

**-కాంగ్రెస్, బి.ఆర్.ఎస్ లను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదు**
**-బిజెపి సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 21 :** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ శ్రేణులంతా సన్నద్ధం కావాలని,నాయకులు కార్యకర్తలకు బిజెపి గెలుపే లక్ష్యం కావాలని,ఎన్నికల్లో కాషాయ జెండా రెపరెపలాడించాలని బిజెపి సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు అన్నారు. బిజెపి జిల్లా శాఖ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అధ్యక్షతన సోమ వారం కరీంనగర్లోని శుభమంగళ గార్డెన్లో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి శక్తి చెప్పడానికి సమయం ఆసన్నమైందన్నారు. నేడు భారతీయ జనతా పార్టీ గ్రామ, మండలాల్లో బలమైన శక్తిగా అవతరించిందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గ్రామాల, మండలాల అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. గ్రామాల్లో మండలాల్లో జరిగే అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతున్నాయనే విషయం ప్రజలందరికీ అర్థమైందన్నారు. ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం పనిచేస్తున్న మోడీ ప్రభుత్వం పట్ల ప్రజలంతా విశ్వాసంతో ఉన్నారని , అందుకే జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపిని అక్కున చేర్చుకునే పరిస్థితిలో ఉన్నాయన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్, బి.ఆర్.ఎస్ లను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదన్నారు.ఆరు గ్యారంటీలు, 420 హామీలతో,అడ్డగోలు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలు వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. ప్రధానంగా కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అన్ గ్యారెంటీలయ్యాయన్నారు. కాంగ్రెస్ ముచ్చట్లన్ని ఉద్దెర ముచ్చట్లేనన్నారు. నేడు కాంగ్రెస్ ఉద్దరే ముచ్చట్లను ప్రజలు నమ్మే పరిస్థితిలేదన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్ ల మొఖం చెల్లుబాటు అయ్యే స్థితులు లేవని పేర్కొన్నారు. ప్రధానంగా గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ లు స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశాయన్నారు. చేసిన అభివృద్ధి పనుల బిల్లులు చెల్లించకుండా సర్పంచులను గోస పెట్టిన చరిత్ర బిఆర్ఎస్కు ఉంటే, నేడు ఆ సర్పంచుల గోడు పట్టించుకోని పరిస్థితుల్లో కాంగ్రెస్ ఉందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గ్రామాలు,మండలాల అభివృద్ధి కోసం ఉద్ధరించింది,చేసిందిఏమీ లేదని ఆయన ఘాటుగా విమర్శించారు.నేడు గ్రామాల్లో , మండలాల అభివృద్ధి పూర్తిగా కేంద్ర ప్రభుత్వం నిధుల తోనే జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.కేంద్రం గ్రామాలు మండలాలు అభివృద్ధి చేస్తున్న అభివృద్ధి పనులను,ప్రజా సంక్షేమం కోసం కేంద్ర అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలన్నారు.బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు,స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ బాస సత్యనారాయణ రావు మాట్లాడుతూ జరగబోయే జడ్పీటీసీ,ఎంపీటీసీ ఎన్నికల కోసం పార్టీ శ్రేణులంతా సమాయత్తం కావాలని,ఆ మేరకు రాష్ట్రపార్టీ తగిన సూచనలు చేసిందని తెలిపారు. పార్టీ ఆధ్వర్యంలో మండలాల్లో,జిల్లా ల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలను ఆయన సందర్భంగా వివరించారు.జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ,మాజీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళ పు రమేష్. బంగారు రాజేంద్ర ప్రసాద్, మేకల ప్రభాకర్ యాదవ్, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి.,వాసాల రమేష్. కన్నెబొయిన ఓదెలు , జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్,మాడ వెంకట రెడ్డి,బత్తుల లక్ష్మి నారాణ,పార్లమెంట్ కన్వీనర్ బోయిన పల్లి ప్రవీణ్ రావు,జిల్లా ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం, ఎర్రబెల్లి సంపత్ రావు.కన్న కృష్ణ ,రంగు భాస్కర్ చారి.కళ్లెం వాసుదేవ రెడ్డి లతో పాటు వివిధ మోర్ఛ జిల్లా మోర్చా బాధ్యులు , మండల తాజా మాజీ అధ్యక్షులు, జెడ్పీటీసీ ప్రబారిలు , మండల జెడ్పీటీసీ కన్వీనర్ లు మాజి జెడ్పీటీసీ లు, మాజీ ఎంపీపీలు , మాజీప్రజా ప్రతినిధులు లు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబుతో ప్రతి కార్యకర్తకు న్యాయం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 21 :** మంథని నియోజకవర్గం లోని ప్రతీ కార్యకర్తకు మంత్రి శ్రీధర్ బాబుతో న్యాయం జరుగుతుందని రామగిరి కాంగ్రెస్ నాయకులు అన్నారు నూతనంగా నియమితులైన జిల్లా గ్రంధాలయ చెర్మన్ కోట రాజబాబు కి రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ చెర్మన్ గా నియమితులైన భూపాలపల్లి గ్రంధాలయం కార్యాలయంలో మహాదేవపూర్ మండల సీనియర్ నాయకులు కోట రాజబాబు గ్రంధాలయ చెర్మన్గా బాధ్యతలు శ్రీకారించిన సందర్బంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రామగిరి తాజా మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ మాజీ జిల్లా ఉప అధ్యక్షులు తోట చంద్రయ్య మాజీ ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్. యూత్



అధ్యక్షులు మోత్కూరి అవినాష్ గౌడ్, అరెల్లి మహేందర్ గౌడ్ పాలుగోన్నారు.

# పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 21 :** పెన్షనర్ల సమస్యలు సత్వరం పరిష్కరించాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ ప్రభుత్వంను కోరారు.సోమవారం కోరుట్ల పట్టణంలో తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ శాఖ కార్యాలయంలో ఆ సంఘం అధ్యక్షుడు పబ్బా శివానందం ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి పెన్షనర్స్ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ హాజరయ్యారు.ఈ సమావేశంలో డివిజన్ లోని పలువురు పెన్షనర్లు తమ



ఇబ్బందులను వినిపించారు.ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ రిటైర్మెంట్ పొంది పది మాసాలు దాటినా విరమణ ప్రయోజనాలు,వైద్య ఖర్చుల చెల్లింపులు అందక పోవడంతో ఆర్థికంగా పలు అవస్థలు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.పిల్లల వివాహాలు,ఇంటి నిర్మాణం తదితర అవసరాల కోసం సతమతమవుతున్న పరిస్థితి ఉందన్నారు.పెండింగులో ఉన్న డి.ఏ.లతో పాటు పీఆర్సీ సత్వరం మంజూరు తదితర సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు.ఈ సమావేశంలో కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక గంగారాం,అసోసియేట్ అధ్యక్షుడు రాజేశ్వర్, కోశాధికారి ఎన్.లక్ష్మీ నారాయణ,ఉపాధ్యక్షుడు ఎం.డి .సైఫోద్దీన్,సంయుక్త కార్యదర్శి టి.రాజయ్య, కోరుట్ల,మేడి పల్లి,కథలాపూర్ మండలాల పెన్షనర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూలై 21 :** కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అలుగునూర్ ఎనిమిదవ డివిజన్ కు చెందిన ప్రైమ్ 9 రిపోర్టర్ సిరిసిల్ల అనిల్ కుమార్ తండ్రి సిరిసిల్ల నర్సయ్య శనివారం మృతిచెందగా మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్,గడ్డం నాగరాజు, సోమవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపుతూ, ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో సిద్ధం వేణు,కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి,ఉల్లెంగుల ఏకానందం,పాశం అశోక్ రెడ్డి,మాతంగి లక్ష్మణ్,పొన్నం అనిల్ గౌడ్,మృతుని కుమారులు సిరిసిల్ల రాములు, అనిల్ కుమార్,తదితర నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిజానికి నైతిక దిక్సూచి మల్లవజుల వంశీ



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ జూలై 21 :** జర్నలితానికి నైతిక దీక్షకి మల్లవజుల వంశీ అని సివిల్ సొసైటీ ఫోరం సభ్యులు కొని ఆడారు. రామగిరి మండలం సేంటినరీ కాలనీలో జరిగిన సమావేశంలో మల్లవజల వంశీకి మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ సివిల్ సొసైటీ ఫోరం కార్యవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంశీ జర్నలిజంలో నైతిక విలువలను అమలు చేస్తూ మీడియాను ప్రజల సమస్యలపై స్పందించే ప్రాథమిక వేదికగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు.ఆయన నాయకత్వం లో పెద్దపెల్లి జిల్లా ప్రెస్ చక్కటి పరిణామాలను నిలబెడుతుందని ఫోర్త్ ఎస్టేట్ కు స్ఫూర్తిదాయక దారి చూపుతోందని ప్రశంసించారు. సమాజానికే చైతన్యం కలిగించే లక్ష్యంతో వంశీ చేస్తున్న కృషి అభినందనీయమని జర్నలిజం గౌరవాన్ని రక్షిస్తూ ప్రజాస్వామిక కావ్యంతో ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. తనకు ఆత్మీయ సత్కారం చేసిన సిఎస్ఎఫ్ సభ్యులకు వంశీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యకుర్తి చంద్రమౌళి లక్కం బిక్షపతి వనం శివానందం బల్ల శివశంకర్ తోట వేణు పల్లి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆషాడ మాసం సందర్భంగా శివునికి రుద్రాభిషేకం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 21 :** పెద్దపల్లి జిల్లా అంత ర్గాం మండలం రాయ దండి గ్రామం లోని శ్రీ స్వయంభు చిలుకల రామేశ్వర స్వామి దేవుని ఆలయంలో ఆషాడ మాసం చివరి సోమ వారం సందర్భంగా శివునికి రుద్రాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాణిక్యం కుమార్ మాట్లాడుతూ ఆషాడ మాసం ఏకాదశి చివరి సోమవారం సందర్భంగా శివునికి గ్రామంలోని భక్తులచే అమావాస్య రుద్రాభిషేకం చేయడం జరిగింది. అనంతరం 51 వేల బిల్వపత్రాలతో దిల్వార్చన కార్యక్రమం నిర్వహించి పూజకు వచ్చినటువంటి భక్తులచే ప్రత్యేక పూజలు నిర్వహించి వచ్చినటువంటి భక్తులకు మహారథి, తీర్థ ప్రసాద వితరణ చేయడం జరిగిందని అర్చకులు మాణిక్యం కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని భక్తులు, కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి నేత్రదానం

- ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న వైనం
- నేత్రదానంకు అంగీకారం తెలిపిన కూతుళ్లు
- నేత్రాలను సేకరించిన ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్





**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 21 :** గోదావరిఖని కాకతీయ నగర్ కు చెందిన కనకం రాములు(68) అనే సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి, సోమవారం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఉదయం వరకు అందరితో ఆప్యాయంగా గడిపిన రాములు, ఆత్మహత్య చేసుకోవడంతో కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోదించారు. రాములు నేత్రాలను దానం చేస్తే, ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని కుటుంబ సభ్యులకు, ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ అవగాహన కల్పించారు. దుఃఖంలో కూడా స్పందించి రాములు నేత్రాలను దానం చేయడానికి భార్య భూమక్క, నలుగురు కూతుళ్లు, అల్లుళ్లు విజయ - అంజయ్య, కుమారి - సారయ్య, కవిత - దేవేందర్, సరిత - రాజేశం అంగీకారం తెలిపారు. దీంతో గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో మృతుని నేత్రాలను ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సేకరించి హైదరాబాదుకు తరలించారు. విషాదంలో కూడా ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించడానికి తండ్రి నేత్రాలను దానం చేయడానికి అంగీకారం తెలిపిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు పి.మల్లికార్జున్, అధ్యక్షులు ఎల్లప్ప, కార్యదర్శి సారయ్య, కోశాధికారి రాజేందర్ అభినందించారు. రాములు అకాల మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన వెలిచాల రాజేందర్‌రావు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 21 :** హైదరాబాదులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజక వర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు.పలు అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధి పనుల గురించి మాట్లాడారు.కరీంనగర్‌లో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వివరించారు. రాబోయే రోజుల్లో కరీంనగర్ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయాలని కోరారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఎంపీటీసీలు,జడ్పీటీసీ స్థానాలు అత్యధికంగా విజయం సాధించేలా చేపట్టిన స్ట్రాటజీ, అదేవిధంగా కరీంనగర్ నగర కార్పొరేషన్ ఎన్నికల్లో అనుసరించాల్సిన పకడ్బందీ ప్రణాళికపై ముఖ్యమంత్రి తో రాజేందర్ రావు మాట్లాడారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ పార్టీ జెండా తప్పకుండా ఎగురవేస్తుందని రాజేందర్ రావు ముఖ్యమంత్రి కి వివరించారు. కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతంతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని రాజేందర్ రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం శాయాశక్తుల కృషి చేస్తున్నామని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు ఇప్పటినుంచే ప్రత్యేక దృష్టి సారించామని రాజేందర్ ముఖ్యమంత్రి తీసుకొచ్చారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునేలా కష్టపడి పని చేస్తున్నామని, నాయకులను అందర్నీ సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని ముఖ్యమంత్రికి వివరించారు. ఇప్పటి నుంచే కాంగ్రెస్ నాయకులు,పార్టీ యంత్రాంగం, పార్టీ శ్రేణులతో కలిసి పనిచేస్తున్నామని పేర్కొన్నారు. అర్హులైన పేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, కొత్త రేషన్ కార్డులు మంజూరు. . పెద్ద ఎత్తున రేషన్ కార్డుల్లో లబ్ధిదారుల పేర్ల నమోదు.. సన్న బియ్యం పంపిణీ, స్వశక్తి మహిళలకు వడ్డీ లేని రుణాలు అందజేత, రైతులకు రైతుబంధు సాయం చేయడం వల్ల రైతులు, ప్రజలు, పేదలు సంతోషంగా ఉన్నారని రాజేందర్ రావు వివరించారు. ప్రజలంతా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని దేవుడు లాగా కొలుస్తున్నారని, ప్రజా ప్రభుత్వం సకల జనుల హితమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నదని ఆనందం వ్యక్తం చేస్తున్నారని ముఖ్యమంత్రితో పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల తో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు పెద్ద సంఖ్యలో విజయం సాధించేలా కష్టపడి పని చేస్తామని రాజేంద్ర రావు ముఖ్యమంత్రి కి తెలిపారు. రాజేందర్ రావు చెప్పిన అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతృప్తి వ్యక్తం చేసి అభినందించారు. అదేవిధంగా కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునేలా కష్టపడి పని చేయాలని రాజేందర్రావుకు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వాడవాడనా, గ్రామ గ్రామాన విస్తృతంగా ప్రచారం చేయాలని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలనీ, కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలందరికీ మరింత అవగాహన కల్పించాలని సూచించారని రాజేందర్ రావు తెలిపారు.

# సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మల్లిఖార్జున ఖర్గే జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 21 :** అఖిల భారత కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నగరంలోని ఇందిరా చౌక్ వద్ద నగర కాంగ్రెస్ అధ్యక్షుడు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తొమ్మిది సార్లు ఎమ్మెల్యేగా రెండు సార్లు ఎంపి గా గెలవడమే కాకుండా నిబద్ధతకు నిలువుటద్దంగా కాంగ్రెస్ పార్టీ ఎటువంటి ఆటుపొట్లు ఎదుర్కొన్నా విడిచి పెట్టకుండా పార్టీ పటిష్టతకు నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు ఖర్గే అని నరేందర్ రెడ్డి కొనియాడారు.కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయడమే లక్ష్యంగా ఖర్గే పని చేస్తున్నారని నరేందర్ రెడ్డి అన్నారు.ఖర్గే నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎండి తాజ్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి, సమద్ నవాబ్,కర్ర రాజశేఖర్,జీడి రమేష్,దండి రవీందర్,దన్న సింగ్, నిహాల్ అహ్మద్,వంగల విద్యాసాగర్, షబానా మహమ్మద్, నెల్లి నరేష్,ముల్కల కవిత,చింతల కిషన్ నాగుల సతీష్ , గంగుల దిలీప్,కాంపెల్లి కీర్తి కుమార్, కొట్టె ప్రభాకర్,మాసూమ్ ఖాన్,ఖలీల్, ఆస్తాపురం తిరుమల,పద్మ పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

-కమాన్‌పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 21 :** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి అని కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. సోమవారం కమాన్ పూర్ మండల కేంద్రంలో పాఠశాల వద్ద మత్తు పదార్థాల నిషేధంపై అవగాహనను కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నేడు యువత మత్తు పదార్థాల వల్ల పెడదారిన పడుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో యువతకు గంజాయి సరఫరా చేసి వారిని చెడగొడుతున్నారని అన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో ఎవరైనా గంజాయిని విక్రయిస్తే సమాచారం ఇవ్వాలని కోరారు. యువత బలహీనతను ఆసరా చేసుకుని వారికి మత్తు అందజేయడం జరుగుతుందని అన్నారు. అలాగే విద్యార్థుల యువకులు మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పమని హెచ్చరించారు. గ్రామాల్లో సైతం ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తే నేరుగా 100 నెంబర్ కు డయల్ చేయాలని స్పష్టం చేశారు.

## జిల్లా దాడుల వ్యతిరేక కమిటీ కో కన్వీనర్‌గా సురభిశ్రీధర్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 21 :** టి యూడబ్ల్యుజే, ఐజేయు పెద్దపల్లి జిల్లా దాడుల వ్యతిరేక కమిటీ కో కన్వీనర్‌గా సురభి శ్రీధర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటనరీ కాలనీ ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో టీయూడబ్ల్యూజే, ఐజేయు జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించడం జరిగింది. సమావేశానంతరం యూనియన్ జిల్లా అధ్యక్షులు మల్లావర్జుల వంశీ విద్యానంద్, ప్రధాన కార్యదర్శి నారాయణ దాసు అశోక్ జిల్లా కమిటీలను ప్రకటించడం జరిగింది. ఈ కమిటీలలో గోదావరిఖని ప్రాంతానికి చెందిన సురభి శ్రీధర్ కు, జిల్లా దాడుల వ్యతిరేక కమిటీ కో కన్వీనర్‌గా ప్రకటించడం జరిగింది. అనంతరం సురభి శ్రీధర్ మాట్లాడారు.టియూడబ్ల్యూ జే, ఐ జేయు పెద్దపల్లి జిల్లా దాడుల వ్యతిరేక కమిటీ కో కన్వీనర్‌గా తనను నియమించినందుకు జిల్లా అధ్యక్షులు మల్లావర్జుల వంశీ విద్యానంద్, ప్రధాన కార్యదర్శి నారాయణదాసు అశోక్ తో పాటు జిల్లా కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.యూనియన్ ఐక్యతకు కృషి చేయడం జరుగుతుందని సురభి శ్రీధర్ తెలిపారు.

## ఏసిపి కృష్ణను పరామర్శించిన నాయకులు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 21 :** పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ ను సోమవారం పలువురు పరామర్శించారు.ఇటీవల ఏసిపి కృష్ణ తండ్రి ఐలయ్య మంచిర్యాల జిల్లా భీమారం మండలం రసూల్ పల్లెలో రోడ్డు ప్రమాదం లో మృతి చెందారు. దీంతో పలువురు పోలీస్ అధికారులు నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు రసూల్ పల్లెకు వెళ్లి ఐలయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే ఐలయ్య ఆత్మకు శాంతి కలగాలని ఇందులో నివాళులర్పించిన వారిలో కరీంనగర్ పిటిసి ఎసిపి మోహన్, పి పి బాదాం రమేష్, మాజీ ఎంపీటీసీ పిల్లి శేఖర్, రంగాపూర్ మాజీ సర్పంచ్ గంటా రమేష్, మరియు సీనియర్ విలేకరి జబ్బర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# త్రివర్ణాన్ని గౌరవిస్తూ,దేశాన్ని ప్రేమిద్దాం

**-లయన్స్ క్లబ్ డైరెక్టర్, ప్రకృతి వైద్య నిపుణురాలు డా.శరణ్య యాదవ్**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 21 :** త్రివర్ణ పతాకాన్ని గౌరవిస్తూ దేశాన్ని ప్రేమిస్తామని లైన్స్ క్లబ్ డైరెక్టర్ డాక్టర్ మేకల శరణ్య యాదవ్ అన్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలని వారి ఆధ్వర్యంలో జాతీయ జెండా దత్తత దినోత్సవాన్నీ జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ డైరెక్టర్ ,ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య యాదవ్ మాట్లాడుతూ మన త్రివర్ణ పతాకం యొక్క ప్రాముఖ్యతను మరియు చరిత్రను గుర్తుచేసుకోవల్సిన అవసరం ఉంది అని తెలిపారు. 1947 జూలై 22న, మన రాజ్యాంగ సభ త్రివర్ణ పతాకాన్ని భారతదేశ జాతీయ జెండాగా స్వీకరించిన సందర్భంగా ఈరోజు మనం జాతీయ జెండా దత్తత దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అలాగే మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన కొద్ది రోజుల ముందు, 1947 జూలై 22న మన రాజ్యాంగ సభ త్రివర్ణ పతాకాన్ని మన జాతీయ జెండాగా స్వీకరించడం జరిగింది. మన పతాకం మన దేశ ఐక్యతకు, స్వాతంత్ర్యానికి, మరియు గర్వానికి చిహ్నంగా నిలుస్తుంది.మన త్రివర్ణ పతాకం లోని కాషాయం రంగు త్యాగాన్ని, ధైర్యాన్ని సూచిస్తుంది,తెలుపు రంగు స్వచ్ఛత, శాంతి మరియు సత్యాన్ని సూచిస్తుంది, ఆకుపచ్చ రంగు శ్రేయస్సు, ఉత్సాహం మరియు వ్యవసాయాన్ని సూచిస్తుంది,అశోక చక్రం ధర్మం యొక్క చిహ్నం మరియు అభివృద్ధికి సంకేతంగా రూపొందించారనీ తెలిపారు.మన జెండాను చూసిన ప్రతిసారి, మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, వారి పోరాటాలు మనకు గుర్తుకు వస్తాయని తెలిపారు. మన జెండాను గౌరవించడం మనందరి బాధ్యతగా భావించాలి. మనం మన పతాకాన్ని ఎగురవేసేటప్పుడు, మన దేశం పట్ల మనకున్న ప్రేమను, భక్తిని, మరియు దేశాభివృద్ధికి కట్టుబడి ఉండాలనే సంకల్పాన్ని వ్యక్తం చేయాలని,ఈ రోజున మనమందరం కలిసి మన జెండాను గౌరవిస్తూ, మన దేశాన్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కృషి చేద్దామని ప్రతిజ్ఞ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఎంపటి శేషి కుమార్,ఇజ్జగిరి శంకర్,గుండం సురేష్, జ్యోతి, ఎంపటి సౌజన్య,సాక్షర,బుడిగే గౌతమి, అష్టకళ పల్లవి, ఇజ్జగిరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్.కె.ఎన్.ఆర్ తొలి ప్రిన్సిపాల్ జన్మదిన వేడుకలు

**-శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు**



**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 21 :** జగిత్యాల శ్రీ కాసుగంటి నారాయణ రావు డిగ్రీ కళాశాల వ్యవస్థాపకులు మరియు తొలి ప్రిన్సిపాల్ కొండలరావు 94వ జన్మదిన వేడుకలను సోమవారం హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. అమీర్ పేట్ లోని సిస్టర్ నివేదిత స్కూల్ ప్రాంగణం లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ వేడుకలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ,మాజీ మంత్రులు రాజేశం గౌడ్,సుద్దాల దేవయ్య, కళాశాల భూదాత కాసుగంటి నారాయణరావు మనుమడు, న్యాయ వాది కాసుగంతి లక్ష్మణ్ కుమార్, శాతవాహన యూనివర్సిటీ పూర్వ వైస్ ఛాన్సలర్ వీరారెడ్డి,తదితర ప్రముఖులతో పాటుగా ప్రస్తుత కళాశాల ప్రిన్సిపాల్ డా.అశోక్, పూర్వ విద్యార్థులు సిరిసిల్ల శ్రీనివాస్, ఎస్పీసుబ్రహ్మణ్యం, సిహెచ్ వి.ప్రభాకర్ రావు తదితరులు పాల్గొని, కళాశాల వ్యవస్థాపకులు మరియు తొలి ప్రిన్సిపాల్ కొండలరావు ను ఘన సన్మానం నిర్వహించి, విద్యారంగానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు, జగిత్యాల డిగ్రీ కళాశాల ప్రారంభమై 60 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా,ఈ సంస్థను యూనివర్సిటీగా లేదా స్కిల్ ఇండియా సెంటర్‌గా అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కాలానుగుణంగా విద్యా రంగంలో విద్యార్థులకు మరింత ప్రగతిశీలమైన అవకాశాలు కల్పించే దిశగా ఈ నిర్ణయం ఎంతో మేలు చేస్తుందని వారు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎల్ రమణ మాట్లాడుతూ కళాశాల పూర్వ విద్యార్తిగా కళాశాల అభివృద్ధికి తమవంతుగా సహకరిస్తామని,విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేవిధంగా,స్కిల్ సెంటర్ ఏర్పాటుకు ముఖ్యమంత్రికి, ప్రధానమంత్రికి విన్నవిస్తామన్నారు.ఈ వేడుకలు ఆనందోత్సాహాలతో సాగిపోయిన వేళ,కొండలరావు గారి జీవితం,వారి సేవలు అందరికీ ప్రేరణగా నిలుస్తున్నాయని పాల్గొన్న ప్రతి ఒక్కరూ భావోద్వేగంతో తెలిపారు. అలాగే కళాశాల అభివృద్ధికి, 60 వసంతాలను వైభవంగా నిర్వహించ డానికి అవసరమైనా అన్ని ఏర్పాట్లను అందరి సహకారంతో చేయడానికి తనవంతుగా పూర్తి స్థాయిలో సహకారం అందించి, జగిత్యాల శ్రీ కాసుగంటి నారాయణ రావు కళాశాల పేరు నిలబెడతామన్నారు.అంతేకాకుండా కళాశాలకు 32 ఎలారాలకు పైగా భూమిని దానం చేసిన శ్రీ కాసుగంటి నారాయణ రావు విగ్రహాన్ని నెలకొల్పాలన్నారు. వారి కుటుంబాన్ని గౌరవించడం కళాశాల విద్యార్థుల బాధ్యత అన్నారు.

# టియుడబ్ల్యూజె (ఐజెయు) పలువురికి చోటు





**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 21 :** పెద్దపల్లి జిల్లా టియుడబ్ల్యూజే (ఐజేయు) కమిటీలో పలువురికి చోటి కల్పిస్తూ పెద్దపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మల్లవజు ల వంశీ విద్యానంద్ , నారదాసు అశోక్ కుమార్ లు ప్రకటించారు.ఆదివారం రోజున రామగిరి మండలం సెంటనరీ కాలనీ వేదికగా నిర్వహించిన టి యు డబ్ల్యు ఐజేయు జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశంలో కార్యవర్గం కూర్పు, నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ జిల్లా కార్యవర్గం ఏకగ్రీవంగా ఆమోదించనైనది.దాడుల వ్యతిరేక కమిటీ.కన్వీనర్: చింతకింది చంద్రమొగిలి.కో కన్వీనర్లుగా:.బాలసాని రాజయ్. సురభి శ్రీదర్ కొమురవెల్లి భాస్కర్.కొండా లింగమూర్తి,ఎథిక్స్ కమిటీ.కన్వీనర్: పోతరాజు సమ్మయ్య.కో కన్వీనర్లు కె ఎస్ వాసు.సీపెల్లి రాజేశం.మేకల మల్లేష్. పందిళ్ళ శ్యాం సుందర్.ఆర్గనైజింగ్ కార్యదర్శులు.జక్కం సత్యనారాయణ..డి. చంద్రశేఖర కార్యవర్గ సభ్యులు గా దబ్బెట శంకర్ ఆర్.మృత్యుంజయం. నర్సింగ రావు యూసుఫ్ అలీ గొర్రె తిరుపతి కళ్లెం స్వామి రెడ్డి, కల్వల శంకర్ తాటిపల్లి శ్రీనివాస్, అనుముల వీరస్వామి శ్రీమంతుల కొండాల్ లను ఏకగ్రీవంగా నియమించారు.

## ఘనంగా ఆషాడమాసం గోరింటాకు,గాజుల సంబరాలు




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 21 :** పెద్దపల్లి పట్టణం రంగంపల్లి 10 వ వార్డు పరిదిలో కటికనపల్లి స్వరూప రవికుమార్ ఆద్వర్యంలో సోమవారం ఆషాఢ మాసం గోరింటాకు, గాజుల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథితులుగా పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, మాజీ ఎంపీపీ సందనవేణ సునీత హాజరయ్యారు. మహిళలు గోరింటాకు వేడుకలకు ముందు గాజుల వేసుకున్నారు. అనాదిగా వస్తున్న సాంప్రదాయంలో భాగంగా గోరింటాకు, గాజుల పండుగ వేడుకలు జరిపినట్లు రవి కుమార్ తెలిపారు. ఉత్సాహంగా మహిళలు వేడుకల్లో పాల్గొన్నారు.కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గాదె మాధవి, మాజీ సర్పంచులు పూదరి మహేందర్,కొండి కనుకయ్యతోపాటు తమ్ముడబోయిన ఓదెల యాదవ్, అమీరిశెట్టి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## కవి సమ్మేళనం



**చురకలు విలేకరి, కొడిమ్యాల, జులై 21 :** కొడిమ్యాల మండల కేంద్రంలోని విజ్ డమ్ స్కూల్లో దాశరథి కృష్ణమాచార్య శత జయంతి ఉత్సవాల్లో భాగంగా కడమెడ కళా సాహితి ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు కవులు తమ కవితలను చదివి విన్పించారు. అనంతరం పలువురు కవులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మల్లారపు రాజయ్య, సత్యానందం, గంగాచారి, చిలుముల బాబు, నాంపల్లి శ్రీనివాస్, తైదల అంజయ్య, ప్రధానోపాధ్యాయులు దీకొండ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లికార్జున కార్గే జన్మదిన వేడుకలు



**చురకలు విలేకరి, మెట్‌పల్లి, జులై 21 :** కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు ఆదేశాల మేరకు సోమవారం పట్టణంలోని జువ్వాడి భవన్ లో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేకు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టిలింగం, మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, జిల్లా సేవ దళ్ అధ్యక్షుడు నాయిని సురేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజయ్య, కామారెడ్డి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మోత్కూర్ రాధిక, వార్డు ఇన్చార్జులు రాజగోపాల్, బుర్ర మహేందర్, జాకీర్, కరిపెల్లి అజయ్ రెడ్డి, కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆకుల రాము, చేపూరి రాము, దొంతుల వెంకటేష్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు దారి చూపించడమే నా కర్తవ్యం

**-జాబ్ మేళా గ్రాండ్ సక్సెస్ -పోటెత్తిన 5,000 మంది యువత**
**-పాల్గొన్న 85 కంపెనీలు పలువురికి ఉద్యోగాలు అవకాశాలు కల్పించారు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**చురకలు విలేఖరి హుజురాబాద్, జూలై 21 :** హుజురాబాద్ నియోజక వర్గంలో నిరుద్యోగ నిర్మూలన ధ్యేయంగ ,యువత ఆర్థికంగా ఎదగాలన్న సంకల్పంతో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం జాబ్ మేళా విజయవంతంగా నిర్వహించబడింది. హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంటర్ ఫంక్షన్ హాల్ వేదికగా జరిగిన ఈ జాబ్ మేళాలో 5,000 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 85 ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించటంతో వాతావరణం ఉద్యోగ పండుగలా మారింది. ఈ సందర్భంగా మాట్లాడరు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, "నిరుద్యోగ యువతకు దారి చూపించడమే నా కర్తవ్యం. యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉంది. ఎక్కడైనా ఉద్యోగం చేసేందుకు సిద్ధంగా ఉండాలి," అని పిలుపునిచ్చారు. ఆయన స్పష్టం చేసిన విషయం ఏమిటంటే, ఎన్నికల తర్వాత పూర్తిగా అభివృద్ధి, సంక్షేమం కోసమే తన సేవలు అంకితమై ఉన్నాయని తెలిపారు.

**అపూర్వ స్పందన - విస్తృత ఏర్పాట్లు**

ఈ జాబ్‌మేళా కోసం ముందస్తుగా విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. 5000 మందికి భోజన ఏర్పాట్లు, వాలంటీర్ల నియామకం, హెల్ప్ డెస్కులు, ఇంటర్వ్యూల కోసం ప్రత్యేక చాంబర్లు గ్రామాల నుండి యువత ఉత్సాహంగా తరలి వచ్చారు. చాలామంది తాము నివసిస్తున్న గ్రామాల్లోనే ఉద్యోగం కావాలని భావించినా, ఎమ్మెల్యే యువతను హనుమకొండ, కరీంనగర్, హైదరాబాద్ వంటి పట్టణాల్లోనూ అవకాశాలను పట్టుకోవాలంటూ ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కంపెనీల ప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని ప్రశంసించారు. ముందు గా కెసిఆర్, కేటీఆర్, హరీష్‌రావు వంటి నాయకుల స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు కౌశిక్ రెడ్డి తెలిపారు. జాబ్ మేళా విజయ వంతం కావడం పట్ల ఆనందోత్సాహం కనిపిం చింది. ఈ అవకాశాన్ని వినియోగించుకున్న యువత కృతజ్ఞతలు తెలియ జేస్తూ, ఇదే తరహాలో మరిన్ని అవకాశాలు కల్పించాలని కోరారు. ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, మున్సిపల్ నాయకులు, సర్పంచులు, వర్డ్ సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

**-200 కోట్ల రూపాయలతో ఓదెల మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు**
**-పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (ఓదెల) జులై 21 :** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ గృహాలు ప్రభుత్వం మంజూరు చేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. సోమ వారం ఓదెల మండల కేంద్రంలో ఆదివారం రోజున ప్రజల దాహార్తిని తీర్చడం కోసం 2.10 లక్షల లీటర్ల సామర్థ్యంతో ?90 లక్షల రూపాయల నిధులతో నిర్మించబోయే వాటర్ ట్యాంక్ ల నిర్మాణం కోసం శంకుస్థాపన మరియు మరియు మండల కేంద్రం లోని లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాల్లో ఓదెల మండలంలోని పెద్ద కోమిరే, భీమరపల్లె, జీలకుంట, మడక, నాంసాని పల్లి, లంబాడితండ మరియు అబ్బిడిపల్లి గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలను స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు అందజేశారు. ముందుగా ఓదెల శ్రీ.మల్లికార్జున స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు ఎమ్మెల్యే విజయరమణ రావు నిర్వహించారు. అనంతరం ఎన్నికల సమయంలో ఓదెల గ్రామా ప్రజానీకానికి ఇచ్చిన హామీ ప్రకారం మానేరు వాగు నుండి పైపు లైన్ వేసి ఓదెల గ్రామ ప్రజలకు త్రాగు నీటి సంపును ఎమ్మెల్యే విజయరమణారావు ప్రారంభించారు. తదుపరి ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు ఎమ్మెల్యే విజయరమణా రావు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ... శాసనసభ ఎన్నికల ముందు గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ఇంటి ఇంటికి విజ్ఞన్న అనే కార్యక్రమంలో ఐదు రోజులు ఓదెల గ్రామంలో పాదయాత్ర చేసినప్పుడు మహిళా సోదరిమణులు మానేరు నీరు కావాలని ఆనాడు అడగడంతో దాన్ని దృష్టిలో ఉంచుకొని ఈరోజు దాదాపు 90లక్షల రూపాయల నిధులతో రెండు నూతన వాటర్ ట్యాంక్ ల నిర్మాణం కోసం భూమి పూజ చేసి శంకుస్థాపన చేసుకోవడం జరిగింది. అలాగే 6 సంవత్సరాల తరువాత మడక మానేరు వాగు నుండి ఓదెల గ్రామం వరకు 35 లక్షల రూపాయలతో పైపు లైన్ వేసి మోటారు పంపు పలు మరమ్మాతులు చేపించి ఇచ్చిన హామీ ప్రకారం ఈరోజు ఓదెల గ్రామ ప్రజలకు మానేరు వాగు నుండి మంచి నీరు అందించడం కోసం సంపును ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. అలాగే ఓదెల గ్రామంలో ఇప్పటి వరకు 34 కోట్ల రూపాయల నిధులతో రెండు మంచి నీటి వాటర్ ట్యాంక్ లు మరియు డబుల్ రోడ్లు, సీసీ రోడ్లు, డ్రైనేజిలు మరియు కమ్యూనిటీ హాల్లు, హెల్త్ సెంటర్లు, పాఠశాల భవనాలు, ప్రహరీ గోడలు, హాస్టల్ మారమ్మత్తు లు, ప్రభుత్వ ఆసుపత్రి మరమ్మతులు మరియు ఇప్పటి వరకు 148 డబల్ బెడ్‌రూమ్ ఇండ్ల మరమ్మతులు మరియు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసుకోవడం జరిగిందన్నారు మరియు పేదలకు ఇల్లు, రేషన్ కార్డులు అందించి మహిళలను మహారాణులుగా మార్చేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల రేషన్ కార్డుల మంజూరి పత్రాలను అందిం చారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10లక్షలకు పెంపు, కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు, సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి 10 సంక్షేమ కార్యక్రమాలను ఇప్పటివరకు నెరవేర్చమని అర్హులైన ప్రతి కుటుంబానికి ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికే దక్కుతుందన్నారు. అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం మానేరు పరివాహక ప్రాంతం నుండి ఇసుకను లారీల ద్వారా విక్రయించకుండా కేవలం గ్రామాలలో ట్రాక్టర్ ద్వారా నియోజకవర్గంలో ఉదయం 6 గంటల నుండి సాయంకాలం 6 గంటల వరకు సరఫరా చేసే విధంగా సౌకర్యాన్ని కల్పించామని ప్రజలకు విడతల వారీగా ఇచ్చిన హామీలన్నీ అమలు పరుస్తామని ఎంతమంది ఇందిరమ్మ గృహాలు నిర్మించుకుంటే అంతమందికి అందించేందుకు కృషి చేస్తామని రైతులకు ఎలాంటి కటింగ్ లేకుండా వడ్లు కొనుగోలు చేస్తున్నామని రైతు బీమా రైతు భరోసాను అందిస్తున్నామని తెలిపారు. ప్రజలకు తాను తమ నాయకులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని ఏ సమయంలోనైనా ప్రజల కోసమే సేవ చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. రాబోవు రోజులో ప్రతి మహిళకు సంవత్సరానికి రెండు చీరలు అందించేందుకు కృషి చేస్తున్నామని గతంలో మహిళ గ్రూపులకు కొనసాగించిన పావలా వడ్డీ రుణాలు గ్రూపు సభ్యులలో మరణించిన వారికి బీమా సౌకర్యాలను తిరిగి కల్పిస్తున్నామని ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరమునర కాలంలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతి నిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే అవకాశం ఉంటుందని. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మూల ప్రేమ సాగర్ రెడ్డి, కార్యకర్తలు మరియు మాజీ ప్రజాప్రతినిధులు మరియు పలు గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి



**-జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 21 :** ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు, ఇతర సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. స్థానిక పద్మనాయక కల్యాణ మండపంలో బోయినపల్లి భరతేశ్వరరావు ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం ఎంపిపిఎస్ నర్సింగాపూర్ పదవి విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భరతేశ్వరరావు సేవలను కొనియాడారు. అనంతరం భరతేశ్వర రావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ మండల విద్యాధికారి గాయత్రి దేవి, పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు అమర్నాథ్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వేణుగోపాలరావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, లింగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు రాజేందర్ రావు, గంగాధర్, హరీష్, విజయ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మందుబాబులు జర ఆలోచించండి




**-పంటపోలాల్లో కాళీ బాటిల్స్ పడేసి ఇబ్బంది పెట్టకండి**
**- రైతుల ఆవేదన**

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 21 :** మీరు మీ సొంత డబ్బుతోనే మద్యం కొని సేవిస్తున్నారు తప్పులేదు కాని పంటపొలాలు, చేల్లలోకూర్చొని మద్యం సేవించి అక్కడే మద్యం సీసాలు వదిలే యడం, పగులగొట్టడం వల్ల పంటసాగు చేసే సమయంలో గాజు ముక్కలు గుచ్చుకొని ప్రమాదాలు జరిగి ఇబ్బందులు ఏర్పడుతున్నట్లు రైతు కూలీలు వాపోతున్నారు. ప్రస్తుతం పంట పోలాలు నాట్లువేసే సమయం ట్రాక్టర్లతో దుక్కిదున్నే సమయం లోతాగిపడేసిన మద్యం సీసాలు పగిలి గాజుపెంకులు పొలంలో ఉండిపోయి వరినాట్లు వేయడా నికి పొలాల్లోకి దిగే మహిళా కూలీల కాళ్లకు, ఎద్దులకు గుచ్చుకొనే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు. ఈ ప్రమాదంలో మనకుటుంబీకు లు, బంధువులు కూడా పడే అవకాశం లేకపోలేదు, దీన్ని దృష్టిలో పెట్టుకొని మద్యం ప్రియులు కనికరించి పంటపోలా ల వద్ద మద్యం సేవించిన పిదప బాటిల్స్ పగులగొట్టకుండ దూర ప్రాంతాల్లో భద్రంగా వేయడమో, పంట పొలాల వద్ద మద్యం సేవించడం మానుకోవడమో చేయాల్సిన అవసరం ఉందని, ఈ విషయంలో మానవతా ధృక్పతంతో మందుబాబులు ఆలోచించి సహకరించాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా సంబంధిత అధికారులైన తగు చర్యలు తీసుకోవాలని మద్యం షాపుల చుట్టుపక్కల నున్న వెల్గటూర్ ఉమ్మడి మండల పలువురు రైతులు కోరుతున్నారు. ఈ విషయంపై తమ ఆవేదనను ఓ రైతు వాట్సప్ ద్వారా పెట్టిన మెస్సేజ్ చరవాణిలో చక్కర్లు కొట్టడం గమనార్హం.